అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..





బెట్టింగ్ యాప్‌ల ప్రచారానికి నాకు డబ్బులు అందలేదు: ప్రకాశ్ రాజ్


WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103



సంపుటి - 2 సంచిక -129 గురువారం 31 జూలై 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -5 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


# మరో కొత్త డిస్కమ్

## కొత్త డిస్కమ్ పరిధిలోకి ఉచిత విద్యుత్ పథకాలు

### అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశాలు



**హైదరాబాద్,జూలై30(జర్నలిస్ట్ వార్త):** రాష్ట్రంలో విద్యుత్ విభాగం ప్రక్షాళన చేసేందుకు అవసరమైన సంస్కరణలు అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో కొత్తగా మరో డిస్కమ్ ఏర్పాటు-చేయాలని, అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కొత్తగా ఏర్పాటు- చేసే డిస్కమ్‌కు వ్యవసాయ ఉచిత విద్యుత్, 200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్, స్కూళ్ళు కాలేజీలకు ఉచిత విద్యుత్ పథకాలన్ని కొత్త డిస్కమ్ పరిధిలోకి తీసుకు రావాలని సూచించారు. రాష్ట్రమంతా ఒకే యూనిట్ గా కొత్త డిస్కమ్ పరిధి ఉండాలని ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. దీంతో ఇపుడున్న డిస్కమ్‌ల పనితీరు మెరుగుపడుతుందని, జాతీయ స్థాయిలో రేటింగ్ పెరుగుతుందని అన్నారు. డిస్కమ్‌ల ఆర్థిక స్థితి గతులను మెరుగుపరిచేందుకు సంస్కరణలు తప్పనిసరని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. డిస్కమ్‌ల పునరవ్యవస్తీకరణతో పాటు- విద్యుత్ సంస్థలపై ఇప్పుడు ఉన్న రుణ భారం తగ్గించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. రుణాలపై వడ్డీ భారం తగ్గించేందుకు వెంటనే ప్రణాళిక సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. 10 శాతం వరకు

# ఉగ్రవాదం వీడితేనే పాక్‌కు సింధుజలాలు

- కీలక ప్రకటన చేసిన విదేశాంగ మంత్రి జై శంకర్
- సింధూ జలాల ఒప్పందం అమలు నిలిపివేత కొనసాగుతోందని వెల్లడి
- నీరు, రక్తం కలిసి ప్రవహించవని పునరుద్ఘాటన
- నెహ్రూ హయాంలో జరిగిన తప్పిదాలను మార్చవచ్చని మోదీ నిరూపించారని వ్యాఖ్య



**జూలై30(జర్నలిస్ట్ వార్త):** పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో సింధూ జలాల ఒప్పందం అమలు నిలిపివేత కొనసాగుతోందని విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ స్పష్టం చేశారు. నీరు, రక్తం కలిసి ప్రవహించలేవని ఆయన పునరుద్ఘాటించారు. బుధవారం నాడు రాజ్యసభలో ఆయన మాట్లాడుతూ, పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని విడనాడే వరకు ఈ నిలిపివేత కొనసాగుతుందని తేల్చి చెప్పారు.

సింధూ జలాల ఒప్పందం కుదుర్చుకున్న సమయంలో అధికారంలో ఉన్న పాలకులు భారత రైతుల ప్రయోజనాల కంటే పాకిస్థాన్ ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని ఆయన విమర్శించారు. మిగతాది 2లో...

# ఐదు రోజుల్లో రైతులకు 500 రూపాయల బోనస్

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి



# మరో ఎన్‌కౌంటర్..

**జమ్మూకశ్మీర్‌లో ఇద్దరు ఉగ్రవాదులు హతం**

పూంచ్ సెక్టార్‌లో ఉదయం ఎన్‌కౌంటర్

ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో భద్రతా దళాలు కాల్పులు

ఇద్దరు ముష్కరులు హతం.. వారు లష్కరే తోయిబాకు చెందిన ఉగ్రవాదులుగా అనుమానం



# వెట్టి విముక్తి రాష్ట్రంగా తెలంగాణ




**ఇందిరమ్మ ఇళ్లలో వారికి ప్రాధాన్యం**

**సిఎం దృష్టికి సమస్య తీసుకెళతా**

**కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి**

**హైదరాబాద్,జూలై30(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణను వెట్టి చాకిరీ విముక్తి రాష్ట్రంగా తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. వెట్టి చాకిరి నుంచి విముక్తి కల్పించిన కార్మికులకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తుందని, ఆర్థిక సహకారం కూడా అందిస్తుందని ప్రకటించారు.ప్రతి నియోజకవర్గానికి ప్రతి ఏడాది కేటాయిస్తున్న 3500 ఇందిరమ్మ ఇళ్లలో వెట్టి చాకిరి విముక్తి కార్మికులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరుతానని మంత్రి పేర్కొన్నారు. జాతీయ వెట్టి చాకిరి విముక్తి దినోత్సవం సందర్భంగా రాష్ట్ర కార్మిక శాఖ, తెలంగాణ అసంఘటిత కార్మికుల సంఘం, స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు బుధవారం నగరంలో జరిగింది.



# నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి జీఎస్ఎల్వీ-ఎఫ్16...

**విజయవంతంగా కక్ష్యలోకి 'నైసార్'**

**నాసా, ఇస్రో సంయుక్తంగా రూపొందించిన ఉపగ్రహం నైసార్**

**నైసార్ ను మోసుకెళ్లిన జీఎస్ఎల్వీ-ఎఫ్16**

**ప్రయోగం విజయవంతమైందన్న ఇస్రో**

అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా, భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో సంయుక్తంగా రూపొందించిన నైసార్ ఉపగ్రహాన్ని మోసుకుంటూ, భారత వాహన నౌక జీఎస్ఎల్వీ-ఎఫ్16 నింగిలోకి దూసుకెళ్లింది. మిగతాది 2లో...

# భారత్‌పై 25 శాతం సుంకాలు

**ఆగస్టు 1 నుంచి అమల్లోకి వస్తాయని వెల్లడించిన ట్రంప్**

**అమెరికా వస్తువులపై భారత్ ఎక్కువ సుంకాలు విధిస్తోందన్న ట్రంప్**

**మిత్ర దేశమైనప్పటికీ భారత్‌తో వ్యాపారం తక్కువేనని వెల్లడి**



**జూలై30(జర్నలిస్ట్ వార్త):** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై చర్యలు చేపట్టారు. భారత్ నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. ఈ నిర్ణయం ఆగస్టు 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తుందని ఆయన వెల్లడించారు. అమెరికా వస్తువులపై భారత్ అధిక సుంకాలు విధిస్తోందని ట్రంప్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. మిగతాది 2లో...



# 12 బాక్సుల్లో రూ.11 కోట్లు

2లో.

**శంషాబాద్ సమీపంలోని సులోచన ఫార్మ్ గెస్ట్ హౌస్ లో**

**సిట్ అధికారులు సోదాలు**

**ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో హైదరాబాద్ నగరంలోని సోదాలు**

# భారత్‌కు సునామీ ముప్పు లేదు..

భూకంపం తీవ్రతతో రష్యా, జపాన్, అమెరికా తీర ప్రాంతాలను తాకిన సునామీ

భారత్‌కు కూడా సునామీ ముప్పు పొంచి ఉందా? అన్న అనుమానాలు

భారత్‌కు ఎలాంటి సునామీ ముప్పు లేదని ఇన్‌కాయిస్ స్పష్టీకరణ



2లో.

# 12 బాక్సుల్లో రూ.11 కోట్లు

శంషాబాద్ **జూలై30(జర్నలిస్ట్ వార్త):** ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. సిట్ అధికారులు నిందితుల నివాసాలు, కార్యాలయాల్లో సోదాలు జరుపుతూ ఈరోజు వేకువజామున భారీగా నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో నిందితుడు రాజ్ కెసిరెడ్డి సూచనల మేరకు 12 బాక్సుల్లో భద్రపరిచిన రూ.11 కోట్ల నగదును అధికారులు సీజ్ చేశారు.కేసులో ఏ40గా ఉన్న వరుణ్ పురుషోత్తం ఇచ్చిన సమాచారం ఆధారంగా శంషాబాద్ మండలంలోని కాచారం గ్రామంలో ఉన్న సులోచన ఫార్మ్ గెస్ట్ హౌస్‌లో సిట్ అధికారులు తనిఖీలు చేసి ఈ మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నారు.ఏ1 రాజ్ కెసిరెడ్డి ఆదేశాల మేరకు ఏ40 వరుణ్, ఏ12 చాణక్య ఈ రూ.11 కోట్లు దాచినట్లు సిట్ విచారణ సందర్భంలో



అంగీకరించారు. 2024 జూన్‌లో ఈ మొత్తం దాచినట్లుగా అధికారులు గుర్తించారు. నిందితుల సమాచారంతో సిట్ అధికారులు హైదరాబాద్ నగరంలో పది ప్రాంతాల్లో తనిఖీలు చేస్తున్నారు.

**విజయవాడ సిట్ కార్యాలయానికి వరుణ్ పురుషోత్తం**

ఏపీ మద్యం కుంభకోణం కేసులో ఏ40గా ఉన్న వరుణ్ పురుషోత్తంను విజయవాడ సిట్ కార్యాలయానికి తరలించారు. నిన్న దుబాయ్ నుంచి వచ్చిన ఆయనను శంషాబాద్ విమానాశ్రయంలో సిట్ అధికారులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. ఏపీ లిక్కర్ స్కామ్‌లో రాజ్ కెసిరెడ్డి గ్యాంగ్‌లో వరుణ్ పురుషోత్తం కీలక వ్యక్తి.
ఆయనపై విజయవాడ కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ సైతం జారీ చేసింది. వరుణ్ పురుషోత్తం నేరాన్ని అంగీకరించి నిజాలు బయటపెట్టడంతో మద్యం కుంభకోణానికి చెందిన భారీ నగదు నిల్వల విషయం వెలుగులోకి వచ్చింది. ఆయన వాంగ్మూలం ఆధారంగా హైదరాబాద్ శివారులో పట్టుబడిన రూ. 11కోట్ల నగదును విజయవాడకు చేర్చారు. మరింత సమాచారం కోసం వరుణ్ పురుషోత్తంను సిట్ అధికారులు విచారిస్తున్నారు.

# భారత్‌కు సునామీ ముప్పు లేదు..

## భూకంపం తీవ్రతతో రష్యా, జపాన్, అమెరికా తీర ప్రాంతాలను తాకిన సునామీ

### భారత్‌కు కూడా సునామీ ముప్పు పొంచి ఉందా? అన్న అనుమానాలు

### భారత్‌కు ఎలాంటి సునామీ ముప్పు లేదని ఇన్‌కాయిస్ స్పష్టీకరణ

**జూలై30(జర్నలిస్ట్ వార్త):**
రష్యాను భారీ భూకంపం కుదిపేసిన విషయం తెలిసిందే. రష్యా తీరంలోని కంచట్కా ద్వీపకల్పంలోని పెట్రోపావ్లోవ్స్క్ తూర్పు దిశగా 136 కిలోమీటర్ల దూరంలో భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రతను 8.8గా గుర్తించారు. ఈ భూకంపం తీవ్రతతో రష్యాతో పాటు జపాన్, అమెరికా తీర ప్రాంతాలను సునామీ తాకింది.
ఈ క్రమంలో భారత్‌కు కూడా సునామీ ముప్పు పొంచి ఉందా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై ఇన్‌కాయిస్ (ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషన్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్) స్పందించింది. భారత్‌కు ఎలాంటి సునామీ ముప్పు లేదని స్పష్టం చేసింది. హిందూ మహాసముద్ర తీర ప్రాంతాలకు కూడా ఎలాంటి ముప్పు లేదని తెలిపింది. ఈ మేరకు ఇన్‌కాయిస్ 'ఎక్స్' (ట్విట్టర్)లో పోస్టు చేసింది. "కంచట్కా తూర్పు తీరంలో 8.8 తీవ్రతతో భూకంపం వచ్చింది. అనంతరం సునామీ తాకింది. అయితే, దీని కారణంగా భారత్‌కు సునామీ ముప్పు లేదు. హిందూ మహాసముద్ర తీర ప్రాంతాలకు కూడా ఎలాంటి ముప్పు లేదు" అని ఇన్‌కాయిస్ తన ట్వీట్‌లో రాసుకొచ్చింది. ఇక, ఈ భూకంపం తర్వాత రష్యా, జపాన్‌తో పాటు ఉత్తర పసిఫిక్‌లోని పలు తీరప్రాంతాలను సునామీ తాకింది. అమెరికాలోనూ హెచ్చరికలు ఇచ్చారు. హవాయి ద్వీపంలో అప్రమత్తత ప్రకటించారు.

# ఉగ్రవాదం వీడితేనే పాక్‌కు సింధుజలాలు

(మొదటి పేజి తరువాయి)
నెహ్రూ హయాంలోని తప్పిదాలను సరిదిద్దలేమని గతంలో 60 ఏళ్లు పాలించిన వారు చెబుతూ వచ్చారని, అయితే మోదీ ప్రభుత్వం వాటిని మార్చవచ్చని నిరూపించిందని అన్నారు.
ఆర్టికల్ 370 రద్దు, సింధూ జలాల ఒప్పందంపై తీసుకున్న చర్యలు ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. సింధూ జలాల ఒప్పందానికి అవసరమైన మార్పులు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పహల్గామ్ ఉగ్రదాడికి పాల్పడిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్‌ను ఐక్యరాజ్యసమితి తొలిసారి తన నివేదికలో ప్రస్తావించిందని ఆయన గుర్తు చేశారు.

# మరో ఎన్‌కౌంటర్..

## జమ్మూకశ్మీర్‌లో ఇద్దరు ఉగ్రవాదులు హతం

**జూలై30(జర్నలిస్ట్ వార్త):**
జమ్మూకశ్మీర్‌లో మరో ఎన్‌కౌంటర్ జరిగింది. పూంచ్ సెక్టార్‌లో ఈ రోజు ఉదయం చోటుచేసుకున్న ఈ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. పహల్గాం దాడిలో పాల్గొన్న ముగ్గురు ముష్కరులను ఆపరేషన్ మహాదేవ్ ద్వారా హత మార్చిన రోజుల వ్యవధిలోనే ఈ ఎన్‌కౌంటర్ చోటుచేసుకోవడం గమనార్హం.
పూంచ్ సెక్టార్‌లోని జెన్ ప్రాంతంలో కంచె వెంబడి బుధవారం ఉదయం ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో భద్రతా దళాలు వెంటనే కాల్పులు జరిపాయి. ఈ ఘటనలో ఇద్దరు ముష్కరులు హతమయ్యారు. వారు లష్కరే తోయిబాకు చెందిన ఉగ్రవాదులుగా భావిస్తున్నారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో ఆపరేషన్ కొనసాగుతున్నట్లు ఆర్మీకి చెందిన వైట్ నైట్ కార్ప్స్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా వెల్లడించింది.కాగా, సోమవారం ఉదయం దాచిగామ్ నేషనల్ పార్క్ సమీపంలో ఎన్‌కౌంటర్ చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఎన్‌కౌంటర్‌లో పహల్గాం దాడిలో పాల్గొన్న ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా దళాలు మట్టుబెట్టాయి. ఉదయం 11.30 గంటల సమయంలో దాచిగామ్ నేషనల్ పార్క్ పరిసరాల్లో ముగ్గురు ఉగ్రవాదులను గుర్తించిన భద్రతాదళాలు.. మెరుపు వేగంతో కాల్పులు జరిపాయి.
ఈ కాల్పుల్లో ఉగ్రవాది సులేమాన్ షాతో పాటు పహల్గాం దాడికి కారణమైన మరో ఉగ్రవాది యాసిర్ హతమైనట్టు అధికారులు తెలిపారు. ఈ కాల్పుల్లో మరో ఉగ్రవాది అబూ హామ్‌జా కూడా హతమైనట్టు పేర్కొన్నారు. వీరందరూ విదేశీ ఉగ్రవాదులేనని తెలిపారు. ఈ ఆపరేషన్‌లో ఆర్మీ, సీఆర్పీఎఫ్, జమ్ముకశ్మీర్ పోలీసులు పాలుపంచుకొన్నట్టు పేర్కొన్నారు.

# టెక్ దిగ్గజాలతో బాబు బిజి బిజీ

**(మొదటి పేజి తరువాయి)** కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా) ప్రతినిధులు చెప్పారు.
వైల్డ్ లైఫ్ పార్కులు, ఎకో టూరిజం, బయో డైవర్సిటీ కాంప్లెక్సులు, వైల్డ్ లైఫ్ ఎక్స్ పీరియెన్స్ జోన్ల ఏర్పాటు వంటి అంశాలపై మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ ప్రతినిధి మైక్ బార్క్ లేతో చంద్రబాబు చర్చించారు. రాష్ట్రంలో ఆయా రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు బార్క్ లే సముఖత వ్యక్తం చేశారు.పరిశ్రమలు, మౌలిక వసతులు, గ్రీన్ ఎనర్జీ, నగరాభివృద్ధి వంటి రంగాల్లో పెట్టుబడులపై జపాన్ కు చెందిన సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్-ఎస్ఎంబీసీ మేనేజింగ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజీవ్ కన్నన్ తో ముఖ్యమంత్రి చర్చలు జరిపారు. వివిధ ప్రాజెక్టుల్లో అవసరమైన ఆర్థిక భాగస్వామ్యంపై ఎస్ఎంబీసీ ప్రతినిధితో చంద్రబాబు మాట్లాడారు.ఇందులో భాగంగా ఫైనాన్స్, ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ లెండింగ్, క్లీన్ ఎనర్జీ ఫైనాన్సింగ్ వంటి రంగాలపై తాము ఆసక్తితో ఉన్నామని చంద్రబాబుకు ఎస్ఎంబీసీ ప్రతినిధి రాజీవ్ కన్నన్ వివరించారు. అలాగే గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్, వైద్యారోగ్యం, టెక్నాలజీ, సుస్థిర మౌలిక వసతుల కల్పన వంటి అంశాలపై టెమసెక్ హోల్డింగ్స్ ప్రతినిధి దినేశ్ ఖన్నాతో సీఎం చర్చించారు.
దాంతో వివిధ రంగాల్లో పెట్టుబడుల విస్తరణకు తమ కంపెనీ సిద్ధంగా ఉందని దినేశ్ ఖన్నా తెలిపారు. ఏపీలో వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టే అంశంపై ఎంఓయూలు కుదుర్చుకునే అంశాన్ని పరిశీలిస్తామని దినేశ్ ఖన్నా హామీ ఇచ్చారు.

# భారత్‌పై 25 శాతం సుంకాలు

**(మొదటి పేజి తరువాయి)**
రష్యా నుంచి భారత్ సైనిక ఉత్పత్తులను, ముఖ్యంగా చమురును ఎక్కువగా దిగుమతి చేసుకుంటోందని ఆయన తెలిపారు. వాటిపై పెనాల్టీ విధించనున్నట్లు వెల్లడించారు. మిత్రదేశమైనప్పటికీ భారత్‌తో తమ వ్యాపారం తక్కువగా ఉందని ట్రంప్ పేర్కొన్నారు.
అమెరికా విధించిన గడువు మేరకు భారత్‌తో వాణిజ్య ఒప్పందం ఇంకా కుదరలేదని ఆయన తెలిపారు. ఈ కారణంగా సుంకాన్ని విధించినట్లు వెల్లడించారు.
అయితే, ఆగస్టు 1 వరకు చర్చల్లో ఫలితం తేలకుంటే సుంకాన్ని విధిస్తానని ప్రకటించిన ట్రంప్, గంటల వ్యవధిలోనే తన నిర్ణయాన్ని మార్చుకొని సుంకాన్ని విధిస్తున్నట్లు ప్రకటించడం గమనార్హం. భారత్ రష్యాతో స్నేహ సంబంధాలు కొనసాగించడం, కొన్ని రోజులుగా రష్యా నుంచి ముడి చమురు, ఆయుధాలను కొనుగోలు చేస్తున్న నేపథ్యంలో ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది.

# నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి జీఎస్ఎల్వీ-ఎఫ్16...

**(మొదటి పేజి తరువాయి)**
అత్యంత శక్తిమంతమైన అబ్జర్వేషన్ శాటిలైట్ నైసార్ ను విజయవంతంగా కక్ష్యలోకి చేర్చింది. ఈ ఉపగ్రహం బరువు 2,393 కిలోలు. నైసార్ అంటే నాసా ఇస్రో సింథటిక్ అపెర్చర్ రాడార్. ఇందులో ఉండే రెండు భారీ డిష్ ల వంటి నిర్మాణాలు భూమిపైకి మైక్రోవేవ్, రేడియో వేవ్ సంకేతాలు పంపుతాయి. ఆ సంకేతాలు భూమిని తాకి పరావర్తనం చెంది తిరిగి శాటిలైట్ ను చేరతాయి. నైసార్ లోని సాంకేతిక వ్యవస్థలు ఆ సంకేతాలను విశ్లేషించి చిత్రాలుగా రూపొందిస్తాయి. ప్రకృతి విపత్తులను ఇది ముందుగానే అత్యంత కచ్చితత్వంతో అంచనా వేస్తుందని భావిస్తున్నారు. ఇస్రో అత్యంత చవకగా రాకెట్ ప్రయోగాలు చేపట్టడం గమనించిన నాసా... ఈ ఉపగ్రహ ప్రయోగం కోసం ఇస్రోతో జట్టుకట్టింది.

# హౌజింగ్ బోర్డులో భూములు బంగారమే

## ఎకరాకు రూ.65.34 కోట్లు పలికిన వేలం ధర



హైదరాబాద్,**జూలై30(జర్నలిస్ట్ వార్త):** :హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి హౌసింగ్‌బోర్డు కాలనీ మరోమారు వార్తల్లోకి ఎక్కింది. గతంలో ఇక్కడ ఏకంగా రెండు లక్షల వరకు గజం వేలంలో అమ్ముడయ్యింది. తాజాగా ఓపెన్ ప్లాట్ల ధర రికార్డు సృష్టించింది. కేపీహెచ్‌బీ నాలుగో ఫేజ్‌లోని వాణిజ్య అవసరాలకు వినియోగించే ఎకరా స్థలాన్ని రూ.65.34 కోట్లకు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెన్సీ ఆఫ్ ఇండియా సంస్థ ప్రతినిధులు ఆన్‌లైన్ వేలం ద్వారా కొనుగోలు చేశారు. హౌసింగ్ బోర్డు అధికారులు బుధవారం నిర్వహించిన ఆన్‌లైన్ వేలంలో 11 బిడ్లు దాఖలయ్యాయి. నలుగురు బిడ్డర్లు వేలం ప్రక్రియలో పాల్గొన్నారని హౌసింగ్ బోర్డు వైస్‌ఛైర్మన్ వి.పి.గౌతం తెలిపారు. మరోవైపు హైదరాబాద్ పరిసరాల్లోని రాజీవ్ స్వగృహ గే-టె-డ్ కమ్యూనిటీ-ల్లోని ఫ్లాట్ల వేలం ద్వారా ప్రభుత్వానికి రూ.26కోట్ల ఆదాయం వచ్చిందని హౌసింగ్ బోర్డు అధికారులు తెలిపారు.

# వెట్టి విముక్తి రాష్ట్రంగా తెలంగాణ

ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి వెట్టిచాకిరి, అక్రమ రవాణా సంబంధిత ఫిర్యాదుల స్వీకరణకు ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ను 8069 434343 ఆవిష్కరించారు. వెట్టి చాకిరిని నిషేధించి దశాబ్దాలు గడుస్తున్నా.. ఇప్పటికి కొనసాగడం అత్యంత దురదృష్టకరమని, మానవత్వానికి మచ్చ అని అభివర్ణించారు. ఇకనుంచి ఫిబ్రవరి 9న వెట్టి చాకిరి విముక్తి దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని మంత్రి ప్రకటించారు. వెట్టి చాకిరి, మానవ అక్రమ రవాణా ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని జిల్లా కలెక్టర్లకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామని మంత్రి పేర్కొన్నారు. విముక్తి కలిగించిన కార్మికులకు తక్షణ ఆర్థిక సహాయం అందించనున్నామని, బాధ్యులపై కేసులు నమోదు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 200కు పైగా పెట్టి చాకిరి విముక్తి కార్మికులు పాల్గొన్నారు. వారు ఎదుర్కొన్న బాధల గురించి విన్న తర్వాత ప్రముఖ నటి, బ్లూ క్రాస్ వ్యవస్థాపకురాలు అమల అక్కినేని తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. సమావేశంలో పాల్గొన్న ప్రతి ఒక్కరి మాటలు తన మనసును కదిలించాయని, ఈ మహిళలకు తన పూర్తి సహకారం ఉంటు-ందని అమల ప్రకటించారు. కార్మిక శాఖ అదనపు కమిషనర్ గంగాధర్ మాట్లాడుతూ.. వెట్టిచాకిరికి పాల్పడుతున్న వ్యాపారులు, గుత్తిదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# రాష్ట్రంలో మరో కొత్త డిస్కమ్ ఏర్పాటు

వడ్డీ పై తీసుకున్న రుణాలతో డిస్కమ్ లు డీలా పడ్డాయని.. ఈ రుణాలను తక్కువ వడ్డీ ఉండేలా రీ స్ట్రక్చర్ చేసుకోవా లన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలతో పాటు- ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ విద్యుత్ వినియోగాన్ని అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ఎ÷-లాంట్స్ ఏర్పాటు- చేయాలని, జిల్లాలవారీగా అనువైన భవనాలను గుర్తించే బాధ్యతను ఆయా జిల్లాల కలెక్టర్లకు అప్పగించాలని అధికారులకు సూచించారు. యుద్ధ ప్రాతిపదికన అందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఇంధన శాఖపై జూబ్లీహిల్స్ నివాసంలో అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్ష నిర్వహించారు. ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, సీఎండీ హరీష్, సీఎండీ ముషారఫ్, సీఎండీ వరుణ్ రెడ్డి, సింగరేణి సీఎండీ బలరాం, అనిల్, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశం లో పాల్గొన్నారు.

# ఏక్ పోలీస్ విధానం అమలు చేయాలి:ఆర్ఎస్ ప్రవీణ కుమార్

**హైదరాబాద్,జూలై30(జర్నలిస్ట్ వార్త):**రాష్ట్రంలో ఏక్ పోలీస్ విధానం తీసుకువస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయాలని బీఆర్ఎస్ నేత డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. తెలంగాణలో ఏక్ పోలీస్ విధానం అమలుచేయాలని కానిస్టేబుళ్లు గతంలో నిరసన తెలిపారని అన్నారు. తెలంగాణ భవన్‌లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏక్ పోలీసు విధానం కావాలని ఆందోళన చేసిన పదిమందిని పోలీసు ఉన్నతాధికారులు డిస్మిస్ చేశారని అన్నారు. కానిస్టేబుళ్లు తల్లిదండ్రులకు, భార్య, పిల్లలకు దూరంగా ఉండి తెలంగాణ స్పెషల్ పోలీసులు పని చేశారని అన్నారు. స్పెషల్ పోలీసులకు నెలకు ఎనిమిది రోజులు లీవ్ ఉండేదని, కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక నెలకు నాలుగు రోజులు మాత్రమే సెలవు ఇస్తామని చెప్పారని తెలిపారు. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ప్యాలెస్‌కు కానిస్టేబుల్స్‌ను పిలిపించి మాట్లాడలేదని, ఎలాంటి విచారణ లేకుండా పదిమంది స్పెషల్ కానిస్టేబుళ్లను డిస్మిస్ చేశారని ఆరోపించారు.పోలీసు శాఖ మిగతా శాఖలకంటే



విభిన్నంగా పనిచేస్తుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, డీజీపీ మానవతా దృక్పథంతో వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. డిస్మిస్ అయిన పదిమంది కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేయలేదని, పోలీసు ఉన్నతాధికారులను దూషించలేదని అన్నారు. ఈ వ్యవహారంలో మొత్తం 39 మంది స్పెషల్ కానిస్టేబుల్స్ ను సస్పెండ్ చేశారని అన్నారు. కేసీఆర్ హయాంలో 50 వేల పోలీసు ఉద్యోగాలు ఇచ్చారని గుర్తు చేశారు. స్పెషల్ కానిస్టేబుల్స్ శ్రీమంతులు కాదన్న ఆయన పది కుటుంబాలు రోడ్డున పడ్డాయని తెలిపారు. తెలంగాణ పోలీసు శాఖకు కేసీఆర్ అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని, కమాండ్ కంట్రోల్ రూమ్ ను కేసీఆర్ హయాంలోనే కట్టారని అన్నారు. కానిస్టేబుళ్లను ముందుపెట్టి రాజకీయాలు చేయాలనే ఆలోచన బిఆర్ఎస్‌కి లేదని అన్నారు. **డిస్మిస్ అయిన కానిస్టేబుళ్ల కుటుంబాలు కేటీఆర్ కలిస్తే తప్పు ఏమిటి..?** ప్రభుత్వం డిస్మిస్ చేసిన కానిస్టేబుళ్ల కుటుంబాలను కేటీఆర్ కలిస్తే తప్పు ఏమిటని ప్రవీణ్‌కుమార్ ప్రశ్నించారు. రూల్స్ ఎగ్జామిన్ చేసి డిస్మిస్ చేసిన పదిమంది స్పెషల్ కానిస్టేబుళ్లను తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. స్పెషల్ కానిస్టేబుల్స్‌పై ఎక్కడ క్రిమినల్ కేసులు బుక్ కాలేదని, రేవంత్ రెడ్డి ప్రతిదాన్ని రాజకీయకోణంలో చూడవద్దని హితవు పలికారు. గర్భిణీ స్త్రీలు సైతం స్పెషల్ కానిస్టేబుల్స్ కోసం రోడ్డు ఎక్కారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో సమస్యలు ఉన్న ప్రతి ఉద్యోగి తెలంగాణ భవన్‌కు రావాలని ఆయన కోరారు.

# ఐదు రోజుల్లో రైతులకు 500 రూపాయల బోనస్

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

**ఖమ్మం,జూలై30(జర్నలిస్ట్ వార్త):** రాబోయే ఐదు రోజుల్లోనే రైతులకు ధాన్యం కొనుగోలుకు 500 రూపాయల బోనస్ ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి బాట కార్యక్రమంలో పాల్గొన్న రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా 16 లక్షల మంది లబ్ధిదారులని పొందుపరిచామని వెల్లడించారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేకపోయిందని విమర్శించారు. ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన 18 నెలల కాలంలోనే రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల ఆరువేల పైచిలుకు రేషన్ కార్డులు పంపిణీ చేశామని చెప్పారు. సున్నా వడ్డీతో 65 లక్షల మంది మహిళలకు రూ. 25 వేల కోట్ల రుణాలు ఇచ్చామని చెప్పారు. గతంలో డ్వాక్రా గ్రూప్ సభ్యురాలుగా 18 సంవత్సరాలు ఉన్న మహిళలకు మాత్రమే అవకాశం



ఇచ్చేవారని.. 60 సంవత్సరాలు నిండిన వృద్ధులకు అవకాశం ఇవ్వలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం 18 సంవత్సరాల నుంచి 15 సంవత్సరాలకే తగ్గిస్తూ 60 సంవత్సరాల వయసుని 65వ సంవత్సరాలకు పెంచుతూ జీవో ఇచ్చిందని తెలిపారు. కోటి మంది మహిళలని కోటీ-శ్వరులు చేయటమే మన ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ఉచిత బస్సు ప్రయాణానికి ఐదువేల కోట్లు అదనంగా ఖర్చు చేస్తూ భారంగా భావించటం లేదని.. ప్రతి అర్హుడికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే బాధ్యత తనదన్నారు. పేదల ఇంటి పెద్ద కొడుకు లా తాను ప్రజలతో ఉంటానని హామీ ఇచ్చారు.

# యూరియా కొరత సృష్టిస్తే చర్యలు తీసుకుంటాం

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ







**భూపాలపల్లి బ్యూరో/జూలై30(జర్నలిస్ట్ వార్త):** యూరియా కొరత సృష్టిస్తే చర్యలు తీసుకుంటాంమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. బుధవారం చిట్యాల మండలంలో విస్తృతంగా పర్యటించి సహకార సంఘ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, ఎరువుల దుకాణాలు, పశువుల ఆసుపత్రి, వడితల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిట్యాల మండలంలో సహకార సంఘాలు ద్వారా రైతులకు ఎరువులు విక్రయాలు చేయడానికి అవకాశం లేనందున ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడానికి వ్యవసాయ శాఖ అధికారులు నివేదికలు అందచేయాలని ఆదేశించారు. రైతుల అవసరాలకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్స్ రద్దు చేయడంతో పాటు పోలీస్ కేసులు నమోదు చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. చిట్యాల మండలంలో యూరియా కొరత ఉందని మంగళవారం జరిగిన సమావేశంలో ఎందుకు చెప్పలేక పోయారని ఏఓపై ఆగ్రహం వ్యక్తం చేశారు. యూరియా కావాలంటే ఆర్గానిక్ ఎరువులు కొనాలని ఆంక్షలు పెడితే సహించొద్దని పోలీసు కేసులు నమోదు చేయాలని, ఇలాంటి చర్యలపై అధికారులు చర్యలు తీసుకోకపోతే అధికారులను సస్పెండ్ చేస్తానని హెచ్చరించారు.

### ఎరువుల దుకాణాలు తనిఖీ

ఓడిసిఎంఎస్, ఆగ్రోస్, గ్రోమోర్ ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఎరువుల దుకాణదారులు నిబంధనలు పాటించాలని అన్నారు. స్టాకు రిజిస్టర్లు, కొనుగోలు చేసిన రైతులకు ఇస్తున్న రసీదులు పరిశీలించారు. ఎరువుల స్టాకు వివరాల బోర్డులు, ధరలు పట్టికను పరిశీలించారు. పట్టా లేని రైతులకు ఆధార్ ఆధారంగా అవసరం మేరకు యూరియా ఇవ్వాలని సూచించారు. ఎరువుల కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎరువులను దారి మళ్లించినా, బ్లాక్ చేసినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతుకు అవసరం మేర ఎంత ఎరువులు ఇస్తున్నారనే వివరాలు తప్పక నమోదు చేయాలని అన్నారు. రైతు సమస్యను ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ డిస్ప్లే చేయాలని ఆదేశించారు. టాస్క్ ఫోర్స్ అధికారులు నిరంతరం ఎరువులు విత్తన దుకాణాలను తనిఖీలు చేయాలని ఆదేశించారు. ఎరువుల ఎంత మేర పంటలకు వినియోగించాలో వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ చిట్యాల తహసీల్దార్ కార్యాలయాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారులి. ఈ సందర్భంగా భూ భారతి దరఖాస్తుల ప్రగతిని సమీక్షించి, విచారణ ప్రక్రియను వేగవంతం చేయాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. అనంతరం రికార్డు గదిని పరిశీలించిన కలెక్టర్, భద్రతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. కార్యాలయంలో సీజ్ చేసిన ఇసుక నిల్వలను పరిశీలించిన ఆయన, వాటిని ప్రభుత్వ నిబంధనల ప్రకారం వేలం ద్వారా విక్రయించాలని తహసీల్దార్ ను ఆదేశించారు. అధికారులు ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే విధంగా కృషి చేయాలన్నారు.

### పశువుల ఆసుపత్రి తనిఖీ

జిల్లాలో పశుసంపద ఆరోగ్య పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించేందుకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం చిట్యాల పశువుల ఆసుపత్రిని తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మందుల స్టాక్, వాక్సిన్ నిల్వలు, తదితర అంశాలను ఆయన పరిశీలించారు. పశువులకు అందించాల్సిన టీకాలు (వాక్సిన్లు) సమయానికి ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ, పశువుల ఆరోగ్య పరిరక్షణతో పాటు రైతుల ఆర్థికాభివృద్ధి కూడా కొనసాగుతుందని పేర్కొన్నారు. అలాగే, అవసరమైన మందులు, టీకాలు అందుబాటులో ఉండేలా ముందస్తుగా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను సూచించారు.

### ఒడితల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

మంగళవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఒడితల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. స్టోర్, రక్త పరీక్ష గది, ఓపి రిజిస్టర్. పరిశీలించారు. జ్వరాలు ప్రబలిన ప్రాంతాల్లో ఆరోగ్య శిబిరాల నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి రోజు ఇంతమంది వైద్య సేవలకు వస్తున్నారని వైద్యుల ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాలలో సహకార అధికారి వాలియా నాయక్, పశు సంవర్ధక శాఖ డిడి డా కుమార స్వామి, ఆర్డిఓ రవి, వ్యవసాయ శాఖ ఎడిఏ రమేష్, ఏవో శ్రీనివాస్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ శ్రీదేవి, పీఏసీఎస్ ఛైర్మన్ క్రాంతి కుమార్, తహసీల్దార్ ఇమామ్ బాబా తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట పట్టణంలో ఎట్టకేలకు తీరనున్న ప్రయాణికుల కష్టాలు

## ప్రజల ప్రాణాలే ముఖ్యం అంటున్న నగర కమిషనర్ భాస్కర్





**నర్సంపేట /జూలై30 (జర్నలిస్ట్ వార్త):** నర్సంపేట పట్టణంలో రోడ్డుకు ఇరువైపులా ఫుట్ పాత్ నిర్మాణానికి చిన్నచిన్న షాపులు తొలగించారు నగరంలో ఫుట్ పాత్ లేక ప్రయాణికులకు రోడ్డు ప్రమాదాలు జరిగేవి. కొంతమంది మృత్యువాత పడి మరణించిన వారు కూడా ఉన్నారు రోడ్డు ప్రమాదాలు పునరావృతం కాకుండా ఉండడం కోసం రోడ్డుకు ఇరువైపులా ఫుట్ పాత్ నిర్మాణం చేపట్టడం శ్రేయస్కరమని నగర కమిషనర్ చర్యలు చేపట్టారు నగర కమిషనర్ రోడ్డు వెడల్పు కార్యక్రమం చేయడంతో ప్రయాణికులు పట్టణ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా చిన్న చిన్న షాపులు పెట్టుకున్న చిరు వ్యాపారులు నగర అభివృద్ధి దృష్టిలో ఉంచుకొని సహకరించగలరని నగర కమిషనర్ పట్టణ ప్రజలకు పిలుపునిచ్చారు.

# హెడ్ కానిస్టేబుల్ షార్బుద్దీన్ ఏఎస్ఐ గా పదోన్నతి




**రాయపర్తి/జూలై30(జర్నలిస్ట్ వార్త):** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ విధులు నిర్వహిస్తున్న ఎండీ షార్బుద్దీన్ కు బుధవారం ఏఎస్ఐ గా పదోన్నతి లభించింది. ఈ సందర్భంగా షార్బుద్దీన్ భుజాలకు స్టార్ ను అలంకరించి అభినందించారు. ఈ సందర్భంగా ఏసిపి నర్సయ్య మాట్లాడుతూ పదోన్నతులతో బాధ్యతలు కూడా పెరుగుతాయని అన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని అన్నారు. అనంతరం ఆయనకు పలువురు కానిస్టేబుల్ లు శుభాకాంక్షలు తెలిపారు.

# దివ్యాంగుల ఆశ్రమానికి సరుకులు అందజేత




**సత్తుపల్లి/జూలై30(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ( ట్రస్మా )రాష్ట్ర నాయకులు సూరపనేని శేష్ కుమార్ మూడవ వర్ధంతి సందర్భంగా బుధవారం సత్తుపల్లి డివిజన్ ట్రస్మా ఆధ్వర్యంలో స్థానిక సిద్ధారం రోడ్ లో గల "దివ్యాంగుల సేవ ఆశ్రమం" వికలాంగులకు నిత్యావసర సరుకులు అందజేయడం జరిగింది. ప్రైవేటు విద్యాసంస్థల సమస్యల పరిష్కారానికి శేష్ కుమార్ చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ విద్యాసంస్థల సంఘ జిల్లా కార్యదర్శి నాయుడు వెంకటేశ్వరరావు, డివిజన్ అధ్యక్షులు పసుపులేటి నాగేశ్వరరావు, సంఘ బాధ్యులు చీకటి శ్రీనివాసరావు, ప్రభాకర్ రెడ్డి, పులి శ్రీనివాసరావు, చైతన్య మురళి, శాంతినికేతన్ శ్రీనివాసరావు, స్వర్ణిక దివ్యాంగుల ఆశ్రమ నిర్వాహకులు వలపర్ల రవి తదితరులు పాల్గొన్నారు.

# యువతలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు

## - ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు








**భూపాలపల్లి బ్యూరో/ జూలై30(జర్నలిస్ట్ వార్త):** యువతలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకు వీలుగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఉపాధి కల్పన మరియు శిక్షణ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా గ్రామీణ ప్రాంత నియోజకవర్గ కేంద్రాల్లో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను(ఏటీసీ) ఏర్పాటు చేస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలను స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి సందర్శించారు. ఎమ్మెల్యేకు కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది పూల బొకే ఇచ్చి శాలువా కప్పి స్వాగతం పలికారు. అనంతరం రూ.42.64 కోట్లతో కొత్తగా ఏర్పాటు చేస్తున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్(ఏటీసీ)ఏర్పాట్లను పరిశీలించారు. ఈ ఏటీసీలో రెండేళ్ల కాల పరిమితి కలిగిన ఆరు అడ్వాన్స్ టెక్నాలజీ కోర్సులు ఉన్నట్లు తెలిపారు. పదో తరగతి పాస్ అయిన భూపాలపల్లి నియోజకవర్గ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియాగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం ఈ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లో కోర్సుల వివరాలని ఎమ్మెల్యే తెలిపారు. ఏడాది కోర్సులు మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్, పార్టిషన్ యూజింగ్ అడ్వాన్స్ టూల్స్ ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా, రెండేళ్ల కాలపరిమితితో ఉన్న కోర్సులు బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైర్, అడ్వాన్స్డ్ సిఎంసి మిషన్ టెక్నీషియన్ మరియు మెకానిక్ ఎలక్ట్రికల్ వెహికల్ పురుషులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. మొత్తం 102 సీట్లు ఉన్నాయని, నియోజకవర్గం విద్యార్థులు ఇటి అవకాశాన్ని సద్వినియాగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. అంతకుముందు ఉదయం మంజూరునగర్ లోని ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బందితో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లో కోర్సుల వివరాలను తెలిపే గోడపత్రికని ఆవిష్కరించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో వైద్యానికి పెద్దపీట

## వొడితల ప్రణవ్- వైద్య సదుపాయాలపై ఆరా









**హుజురాబాద్/జూలై30(జర్నలిస్ట్ వార్త):** హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ఇప్పటికే ఎస్డిఎఫ్ ఫండ్ ద్వారా హుజురాబాద్, జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి చెరొక 15లక్షల రూపాయల చొప్పున 30 లక్షలు కేటాయించామని, అవి పనులు పూర్తి అయ్యాయని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు. బుధవారం రోజున హుజూరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రినీ ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రోగులకు అందుతున్న వైద్య సదుపాయాలపై డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ శానిటేషన్, మెయింటినేన్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రభుత్వం వైద్యరంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, 100 డెలివరీలు ఈ మధ్య కాలంలో జరిగాయని, రోగులకు మరింత భరోసా ఇచ్చేలా సేవలు అందించాలని డాక్టర్లను కోరారు. హాస్పిటల్ అభివృద్ధికి వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కలిసి మరిన్ని నిధులు తీసుకొస్తామని అన్నారు. గతంలో ఉన్నదానికంటే ఒక్కొక్కటిగా సమస్యలను పరిష్కారం చూపిస్తున్నామని, డాక్టర్ల కొరత లేకుండా చూసుకుంటామని దీనిపై కలెక్టర్, డి.ఎం.హెచ్.వో తో మాట్లాడామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరెండెంట్ నారాయణ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం పెన్షన్ పెంపుదల హామీని నిలబెట్టుకోవాలి.

## ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్



**హనుమకొండ బ్యూరో/ ధర్మసాగర్ జూలై 30( జర్నలిస్ట్ వార్త)** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పెన్షన్ పెంపుదల చేస్తామని ఎన్నికల హామీ ఇచ్చి ఇప్పటివరకు అమలు చేయలేదని ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ అన్నారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని నారాయణ గిరి గ్రామంలో పెన్షన్ పెంపుదలపై ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వక్కల ప్రభాకర్ అధ్యక్షతన బుధవారం సమావేశం జరిగింది ఈ సమావేశానికి ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ విచ్చేసి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు 4000 నుండి 6000 వృద్ధులకు వితంతువులకు గీత కార్మికులకు డయాలసిస్ హెచ్ఐవి కండరాల క్షినత ఆసరా పెన్షన్ దారుల కు 2000 నుండి 4000 వెంటనే అమలు చేస్తామని ఇప్పటివరకు అమలు చేయలేదని వెంటనే ప్రభుత్వ అమలు చేయాలని కోరుతూ. ఆగష్టు 7 న హనుమకొండ లో పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ గారి ఆధ్వర్యంలో జరుగు సన్నాహక సదస్సు మరియు, ఆగష్టు 13 న హైదరాబాద్ హెల్ బి స్టేడియంలో జరిగే వికలాంగుల ఆసరా పెన్షన్ దారుల మహా సింహగర్జన సభను విజయవంతం చేయడం కోసం పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పుట్ట ప్రశాంత్ , మండలం అధ్యక్షులు సోంపెల్లి అన్వేష్ సింగారపు పవన్ వృద్ధులు, వితంతువులు, వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ వార్త



# 3573 కోట్ల వ్యయంతో 162 కిలోమీటర్ల గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం....




**సత్తుపల్లి/జూలై30(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 2022 సం"లో గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు 2024.కి పనులు పూర్తయి అందుబాటులోకి తీసుకురావాల్సినప్పటికీ భారీ వర్షాల నేపథ్యంలో పనులకు తీవ్రంగా ఆటంకం ఏర్పడి 2025 నిర్మాణం పనులు కొనసాగుతున్నాయి. ఖమ్మం టు దేవరపల్లి నూతనంగా చేపట్టిన ఈ గ్రీన్ ఫీల్డ్ హైవే పై గంటకు 100 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించేందుకు ఖమ్మం జిల్లా నుంచి ఏపీలోని దేవరపల్లి కలకత్తా, చెన్నై ,నేషనల్ హైవే కు కలుపుతూ నిర్మించే ఖమ్మం టు దేవరపల్లి వరుకు 162 కిలోమీటర్ల పొడవు తో రూ.3573 .కోట్లు వ్యయంతో నిర్మిస్తున్న ఈ గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు దాదాపు తుది దశకు చేరుకున్నాయి. ఈ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణంతో హైదరాబాదు నుంచి విశాఖపట్నం వెళ్లే ప్రయాణికులు విజయవాడకు వెళ్ళనవసరం లేకుండా హైదరాబాదు సూర్యాపేట ఖమ్మం మీదుగా విశాఖపట్నం వెళ్లేందుకు వెసులుబాటు కలుగుతుంది. దీంతో 120 కిలోమీటర్లు ప్రయాణం తగ్గి రెండు గంటల సమయం ఆధా అవుతుంది. దేశంలో ఎక్కడా లేనివిధంగా గ్రామాలను తాకకుండా పచ్చని పొలాల మధ్య ఆహ్లాదకరమైన వాతావరణంతో చక్కటి ప్రయాణానికి ప్రయాణికులకు సకల వసతులు కల్పిస్తూ.. ఈ హైవే రైడ్ కు రెడీ గా సిద్ధమవుతుంది. దీంతో.గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు త్వరత్వరగా పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని తెలంగాణ, ఆంధ్ర, తెలంగాణ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. ఖమ్మం టు దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం పనులను 5 బ్లాక్లుగా ఖమ్మం టు దేవరపల్లి 162. కిలోమీటర్లు మేర పొడవున్న ఈ రహదారిని ఐదు బ్లాకులుగా విభజించి ఖమ్మం జిల్లాలో విస్తరించి ఉన్న 105.22. కిలో మీటర్లను విస్తరించి ఉన్న రహదారిని మూడు బ్లాకులుగా ఏపీ రాష్ట్రంలో విస్తరించి ఉన్న 56.88 కిలోమీటర్లు విస్తరించి ఉన్న రహదారిని రెండు బ్లాక్ లు గా విభజించి నిర్మాణ పనులు కొనసాగించగా ఖమ్మం జిల్లాలో జులై నాటికి 90% మేర పనులు పూర్తయ్యాయి. ఏపీలోని రెండు బ్లాకుల్లో 88% నిర్మాణ పనులు పూర్తయినప్పటికీ కేవలం 3.3.కిలోమీటర్ల మేర కోర్టు కేసు ఉండటంతో పనులకు జాప్యం జరగటంతో వాటికి ఇటీవల కోర్టు కేసు పూర్తవటంతో శరవేగంగా పనులు పూర్తయిస్తున్నాయి. ఖమ్మం జిల్లా లో మొదటి బ్లాక్ లో రైల్వే లైన్ నిర్మాణం పనులు, పొద్దుగూరు వద్ద విద్యుత్ హై టెన్షన్ లైన్ మూడో బ్లాక్ కు కల్లూరు మండలంలో నాగార్జున్ సాగర్ కాలువ వద్ద పనులకు ఆటంకం ఏర్పడగా డిజైన్ మార్పుతో పనులు శరవేగంగా పూర్తవుతున్నాయి. దీంతో ఖమ్మం టు దేవరపల్లి హైవే పనులు 90 శాతం మేరకు పూర్తయినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రయాణం మేరకే టోల్ ఫ్రీ వసూళ్లు దేశంలో ఎక్కడా లేని విధంగా ఖమ్మం టు దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే పై ఎంత మేరకు ప్రయణిస్తారో అంతవరకే టోల్ ఫ్రీ వసూలు చేసే విధంగా అత్యాధునిక టెక్నాలజీ తో శాటిలైట్ కెమెరాలతో గ్రీన్ ఫీల్డ్ హైవే ప్రజలకు అందుబాటులోకి రానుంది.162 కిలోమీటర్ల పొడవున్న ఈ గ్రీన్ ఫీల్డ్ హైవే కు 11.చోట్ల టోల్ ప్లాజాను ఏర్పాటు కానుంది. గ్రీన్ ఫీల్డ్ హైవే పై కి టూవీలర్లు, ఆటోలు వంటి ఇతర వాహనాలకు పర్మిషన్ లేదని కేవలం లారీలు, బస్సులు, హెవీ వాహనాలకు మాత్రమే పర్మిషన్ కల్పిస్తున్నట్లు గ్రీన్ ఫీల్డ్ అధికారులు తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గానికి దేశంలో ఎక్కడా లేని విధంగా నియోజకవర్గంలో 20.కిలో మీటర్ల కు ఎగ్జిట్ చోప్పన సత్తుపల్లి కీ మూడు చోట్ల ఎగ్జిట్లను ఏర్పాటు చేయడంతో పాటు ఇంటర్నల్ సర్వీస్ రోడ్లను ఏర్పాటు చేయటంతో సత్తుపల్లి,పెనుబల్లి, కల్లూరు, నూజివీడు, విసన్నపేట, గంపలగూడెం,నేమలి, తిరువూరు, చింతలపూడి ,అశ్వరావుపేట, దమ్మపేట, చంద్రు గొండ్ర కొత్తగూడెం, పాల్వంచ తో పాటు పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు ఆనంద వ్యక్తం చేస్తున్నారు.. మంత్రి తుమ్మల చోరవ తో గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు పరుగులు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చోరవతో ఖమ్మం టు దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్వాణ పనులు చకచగా జరుగుతున్నాయి. పలు దాపాలుగా గ్రీన్ ఫీల్డ్ హైవే అధికారులతో మాట్లాడాతూ.. పనులపై ఎప్పటికప్పుడు సమీక్షలు, సమావేశంలు నిర్వహిస్తూ,పనుల ఆటంకాలను గుర్తించి కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలతో పలు దపాలుగా చర్చలు జరిపి పనులు పూర్తి చేసేందుకు ప్రత్యేక చొరవ చూపుతున్నారు. సత్తుపల్లి నియోజకవర్గానికి మూడు ఎగ్జిట్లను ఏర్పాటు చేయుటకు ప్రభుత్వంతో పాటు గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం పనులకు తుమ్మల కృషి చేశారు. గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు ఆగస్టు 15 కల్లా పనులు పూర్తి చేసి తెలంగాణ రాష్ట్ర,ఆంధ్ర ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

### జిల్లా కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు

### తల్లాడ ఎస్సై వెంకటేష్ ఆధ్వర్యంలో




**తల్లాడ/జులై30(జర్నలిస్ట్ వార్త):** స్థానిక తల్లాడ మండల కేంద్రం లో ఖమ్మం జిల్లా కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు తల్లాడ ఎస్సై వెంకటేష్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్ఐ వెంకటేష్ బుధవారం మాట్లాడుతూ కాలక్రమైనా టెక్నాలజీ పెరుగుతూ ఉండడంతో సామాన్య ప్రజలు అనేక రకాల ఆన్లైన్ మోసాలకు గురి అవుతున్నారు ఈ సందర్భంలో ప్రజల ఎంతో అప్రమత్తంగా ఉండాలని తెలియని వారి దగ్గర నుంచి ఎలాంటి ఫోన్ కాల్స్ వచ్చినా వాటికి రెస్పాండ్ అవ్వకుండా ఎలాంటి ఓటీపీలు ఎవరికి పంపించకుండా ఉండాలని. తెలిసి తెలియని మెసేజ్ ల ద్వారా వచ్చిన లింకులను ఓపెన్ చేయకూడదు అని, ఏఐ టెక్నాలజీని వాడుకొని మీ పిల్లల పేర్లతో కానీ మీ పిల్లల మార్ఫింగ్ ఫేస్ లతో కానీ మోసాలకు పాల్పడుతున్నారు వీటన్నింటికీ ఒకటే మార్గం ఎవరు ఏం చెప్పినా గుడ్డిగా నమ్మవద్దు అని మీ వ్యక్తిగత వివరాలు అంటే ఫోన్ నెంబర్,అకౌంట్ నెంబర్, ఆధార్ నెంబర్ లాంటివి ఇతరులకు తెలియపరచకుండా ఉండాలి అంటూ తెలియజేశారు ఈ కార్యక్రమంలో అధిక భాగంలో యువకులు పాల్గొన్నారు ఈ యువకులను ఉద్దేశించి నేటి తరం యువకులు ఆన్లైన్లో బెట్టింగ్లు కాసి ఎంతో విలువైన డబ్బును కోల్పోతున్నారు కొన్ని కొన్ని సార్లు కొంతమంది బెట్టింగ్లకు అలవాటు పడి అప్పులు చేసి ప్రాణాలు వదులుకున్న వారు కూడా ఉన్నారు కాబట్టి మీరంతా జాగ్రత్తగా ఉండాలి అని ఎస్ఐ వెంకటేష్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ వారితోపాటు యువకులు పాల్గొన్నారు.

# స్మశాన వాటిక ఆక్రమించుకు న్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆర్డీవోకు వినతిపత్రం అందజేత..



**చెన్నారావుపేట/జూలై30(జర్నలిస్ట్ వార్త):** చెన్నారావుపేట మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన స్మశాన వాటికను ఆక్రమణకు గురైందని నర్సంపేట ఆర్డిఓ కి గ్రామ పెద్ద బర్ల దేవదాసు ఆధ్వర్యంలో బుధవారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ 19 71లో అప్పటి కలెక్టర్ మాధవరావు ఇచ్చినటువంటి భూమి గత 50 సంవత్సరాలుగా మా గ్రామంలో మృతి చెందిన కుటుంబాలను అదే స్థలంలో సమాధులు చేసే వారం అదే విషయం గురించి చెన్నారవుపేట గ్రామానికి చెందిన బొంత భూపాల్, బొంత కుమార్, బొంత సురేష్ అనేవారు సమాధులను చెడగొట్టి భూమిని ఆక్రమించుకుని పంటలు వేస్తున్నారు.ఈ విషయం గురించి గతంలో ఆర్డీవో కి తాసిల్దార్ కి పలు వినతి పత్రాలు అందజేయడం జరిగింది. గ్రామస్తుల సమక్షంలో ఉన్నటువంటి భూమిని సర్వేయర్ ద్వారా సర్వే చేయించి అసైన్డ్ కమిటీ పట్టాలో లేకున్నా వారికి పట్టా ఇవ్వడం జరిగిందన్నారు.పలుమార్లు ఇదే విషయం గురించి అధికారులకు తెలియజేయడం జరిగింది కాబట్టి అట్టి వారి పట్టాలను వ రద్దుచేసి భూమిని మా యొక్క ఎస్సీ కాలనీకి అందించాలని ఆర్డీవో,తాసిల్దార్ ని కోరడం జరిగింది.ఈ కార్యక్ర మంలో కందిక సునీల్ కుమార్, నర్మెట సాంబయ్య,కన్నం ప్రభాకర్,దళిత సంఘాల నాయకులు నర్మేట యాదగిరి, సాధు నర్సింగారావు, ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు సింగిరెడ్డి అనిల్ కుమార్, కందిక పృధ్వీరాజ్,ఆకులపల్లి రమేష్,తీగల అశోక్ కుమార్ ఆకుల పెల్లి అజయ్, యూత్ ఉపాధ్యక్షులు జంగిలి రాజేష్ ఆకులపల్లి కనకయ్య, ఆకలపల్లి సురేష్ బారపాక నవీన్,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల్లో పురోగతి సాదించాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్ భ్యూరో / జూలై30(జర్నలిస్ట్ వార్త):** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. బుధవారం మినీ కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ స్థానిక సంస్థల, రెవెన్యు అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, కె.అనిల్ కుమార్, వివిధ మండలాల ఎం పి డి ఓ లు, పి డి హెరీసింగ్, ఏ ఇ లు, మునిసిపల్ కమిషనర్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన పురోగతి కనిపించేలా క్షేత్ర స్థాయిలో చిత్తశుద్ధితో పని చేయాలని అన్నారు. ఒక్కో మండలం వారీగా పై అంశాల అమలు, సాధించిన ప్రగతి గురించి పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల విషయంలో అలసత్వము వహించ రాదని, క్రమం తప్పకుండా సమీక్ష నిర్వహిస్తూ, నిర్దేశిత లక్ష్యాల సాధన కోసం స్పష్టమైన దిశానిర్దేశంతో పని అధికారులకు సూచించారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన పురోగతి సాధించాల్సిందేనని స్పష్టం చేశారు. అన్ని మున్సిపల్ పట్టణాలు, గ్రామ పంచాయతీలలో లబ్దిదారుల వివరాలను ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ పోర్టల్ లో ఆన్లైన్ లో నమోదు చేయాలని అన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలని, వారికి ఉచిత ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మంజూరు అయి సాంక్షన్ ఉత్తర్వులు యిచ్చిన ఇండ్లలో లబ్దిదారులు త్వరగా మార్కింగ్ చేసుకొని బేస్ మెంట్ స్టార్ట్ చేసి పూర్తయ్యేలా చూడాలన్నారు. ఇళ్ల నిర్మాణాలకు సుముఖంగా లేని లబ్దిదారుల నుండి లిఖిత పూర్వకంగా తీసుకోవాలని, వారి స్థానంలో అర్హులైన వారిని లబ్ధిదారులుగా ఎంపిక చేసేందుకు జాబితా రూపొందించాలని సూచించారు. ప్రభుత్వం జారీ చేసిన నూతన మార్గదర్శకాలను పాటిస్తూ, అర్హులైన వారికి డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడ పెండింగ్ ఉన్నవో, స్థానిక శాసనసభ్యులు, కమిటీ సభ్యుల తో మాట్లాడి పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కార్యక్రమాన్ని నూటికి నూరు శాతం విజయవంతం చేసేలా ప్రతి ఒక్కరు చొరవ చూపాలని కలెక్టర్ తెలిపారు

**సీజనల్ వ్యాదులు ప్రభలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి**

ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగానే కట్టుదిట్టమైన జాగ్రత్తలు తీసుకోవాలని అందుకు ఎం.పి.డి.ఓ, ఎం.పి.ఓ లు గ్రామ పంచాయతీలలో సిబ్బందితో డ్రై డే యాక్టివిటీస్, రోజు వారీగా సమీక్షలు నిర్వహించి పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ, అన్ని నివాస ప్రాంతాలలో ఫాగింగ్ చేయించాలని అన్నారు. ఎక్కడ కూడా డెంగ్యూ, మలేరియా, విషజ్వరాలు వంటివి ప్రబలకుండా చూడాలని, కలెక్టర్ అన్నారుఎం.పి.డి.ఓ లు, స్థానిక తహసిల్దార్ లు స్థానిక హాస్టళ్ళను, పాటశాలలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని, వంట వండే విధానంపై, చుట్టూ పరిసరాల పరిశుభ్రతపై, విద్యార్థుల ఆరోగ్య పరిస్తితులపై అభ్యసన సామర్థ్యాలపై ఒకటికి రెండు సార్లు ప్రత్యేకంగా పర్యవేక్షించి ప్రత్యేక అధికారులకు నివేదికలు పంపలన్నారు.

**విపత్తు నిర్వహణకు ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకొని సంసిద్ధంగా ఉండాలి**

జిల్లాలో ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు వాటిని సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు, సమన్వయంతో ముందు జాగ్రత్త చర్య లు చేపట్టాలని అందుకు సంబంధించిన ప్రణాళికలతో సంసిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జెడ్.పి.సీ ఈ ఓ పురుషోత్తం, వివిధ మండలాల ఎం.పి.డి.ఓ లు, హౌసింగ్ డి.ఈ, ఎ.ఈ లు, మునిసిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు

# ఏటీసీలను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్ భ్యూరో/ జులై30(జర్నలిస్ట్ వార్త):** ఆధునిక సాంకేతికతపై యువతకు శిక్షణ ఇచ్చి, ఉపాధి కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన అడ్వాన్స్ టెక్నాలజీ, సెంటర్(ఏటీసీ)లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సెంటర్ లో ఈ సంవత్సరం తరగతులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రవేశాలకు సమందించిన ప్రచార పత్రాలను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి కలెక్టర్ చాంబర్ లో విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో ఐటీఐ ప్రిన్సిపాల్ ఎన్. బాబు, , శిక్షణాధికారి ఎస్.ఉప్పలయ్య, సూపరింటెండెంట్ రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య

**రాయపర్తి/జులై30(జర్నలిస్ట్ వార్త):** ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య లభిస్తుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నంగునూరి అశోక్ అన్నారు.బుధవారం మండలంలోని జగన్నాధపల్లి ఎంపీపీఎస్ పాఠశాలకు తన తండ్రి కీ.శే నంగునూరి సోమయ్య జ్ఞాపకార్థం మైక్ సెట్, బాకీట్స్,వాలీబాల్, లాక్స్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి పద్మనాభం, పాఠశాల ఉపాధ్యాయులు సాయి, అనంతుల కృష్ణ రెడ్డి, మద్దెల వెంకటేష్, తాజా మాజీ సర్పంచ్ గూడెల్లి శ్రీను, బద్దం పులిందర్ రెడ్డి,ప్రసాద్,కొత్త నరేందర్ రెడ్డి,అన్నేబోయిన బిక్షపతి, కందుకూరి రవి, కందుకూరి ఎల్లయ్య, ఎల్లమ్మ, మచ్చ రాజు, కందుకూరి యాకయ్య, గడ్డమిది వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# పేదల దీవెనలతోనే ఇందిరమ్మ ప్రభుత్వం: మంత్రి పొంగులేటి





**నేలకొండపల్లి/జూలై30(జర్నలిస్ట్ వార్త):** పేదల దీవెనలతోనే ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో బుధవారం లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం పది సంవత్సరాల్లో ఒక రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, ఆ ప్రభుత్వ తప్పిదాల వల్ల కోట్లాది పేదలు ఇబ్బందులు పడ్డారని విమర్శించారు. ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చాక 16 లక్షల మందిని కొత్తగా పాత కార్డుల్లో చేర్చామని తెలిపారు.ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీ ప్రారంభించి, మూడు నెలలకు ఒకేసారి ఇచ్చామని గుర్తుచేశారు. గతంలో రైతులకు వరి వేస్తే ఉరి అనిపించగా, ఇప్పటి ప్రభుత్వం క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తోందని చెప్పారు. పది నెలల్లో 21 వేల కోట్ల రుణమాఫీ జరిపినట్లు పేర్కొన్నారు. మహిళల సంక్షేమంపై దృష్టి సారించామని, ఉచిత బస్సు ప్రయాణానికి 5 వేల కోట్లు అదనంగా ఖర్చు చేస్తూ భారంగా భావించడం లేదని మంత్రి స్పష్టం చేశారు. "కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ఇందిరమ్మ ప్రభుత్వం ముందుకు సాగుతోంది అన్నారు.ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమ అవుతున్నాయని, మూడు విడతల్లో పేద కుటుంబాలకు ఇళ్లు అందజేయనున్నట్లు హామీ ఇచ్చారు. "ప్రతి అర్హుడికి ఇల్లు ఇచ్చే బాధ్యత నాది. పేదల ఇంటి పెద్ద కొడుకులా నేను మీతో ఉంటాను" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆమెక్షణం ప్రజల పక్షం RNI NO: TELTEL/2023/87607 తెలుగు దిన పత్రిక

## వాగులో అనుమానాస్పద స్థితిలో
# గుర్తు తెలియని మృతదేహం లభ్యం



**సత్తుపల్లి/జూలై30(జర్నలిస్ట్ వార్త):** గుర్తుతెలియని మృతదేహం లభ్యమైన సంఘటన సత్తుపల్లి మండలం రుద్రాక్ష పల్లి శివారులో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. సత్తుపల్లి మండలం కాకర్లపల్లి, రుద్రాక్ష పల్లి గ్రామ శివారులో రోడ్డు పక్కన వాగులో గుర్తుతెలియని మృతదేహాన్ని వాహనదారులు, స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై ప్రదీప్ పోలీసులు సిబ్బంది తో కలిసి మృతదేహాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. అనుమానాస్పద మృతి గా కేసు నమోదు చేసి మృతుడు స్థానికుడా లేక ఇతర ప్రాంతాలకు చెందిన వాడా, హత్య, ఆత్మహత్యా, అనే కోణంలో దర్యాప్తు చేపట్టారు. ఇప్పటివరకు మృతుడి సంబంధిచిన వివరాలు లభించకపోవడంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సత్తుపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# బాధిత కుటుంబాలకు బిఆర్ఎస్ నాయకుల పరామర్శ





**రాయపర్తి/జులై30(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మూల వెంకట్ రెడ్డి,గట్టికల్ గ్రామానికి చెందిన ఇల్లందుల దూడయ్య,ఇల్లందుల యాకయ్య,శివరామపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు తాళ్ళపల్లి కొమురయ్య లు ఇటీవల అనరోగ్యలతో మరణించగా బుధవారం బాధిత కుటుంబాలను బిఆర్ఎస్ నాయకులు పరామర్శించి, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుటుంబానికి చొప్పున 50 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, తాళ్లపల్లి సంతోష్ గౌడ్,బద్దం వేణుగోపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ కర్ర రవీందర్ రెడ్డి,చిన్నాల వనజలక్ష్మినారాయణ ఫౌండేషన్ ప్రతినిధి గజవెల్లి ప్రసాద్,ఐత రాంచందర్,సత్యనారాయణ రావు,గ్రామ పార్టీ అధ్యక్షులు దేశబోయిన ఉపేందర్,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి నేరెళ్ల మహేష్,మాజీ ఉప సర్పంచ్ కొమ్ము రాజు,పులి సోమయ్య, సంకినేని ఎల్లస్వామి, ఉబ్బని సింహాద్రి, చందు లక్ష్మన్, ల్యాదేళ్ల ప్రశాంత్, ఎండీ యకూబ్, ఐత జంపి, పిరని రాజు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలకు బీరువా బహుకరణ




**రాయపర్తి/జులై30(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని ఊకల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ సేవా తరుణి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు బుదారపు పద్మ శ్రీనివాస్ దంపతుల కుమారులు వంశీకృష్ణ, వరుణ్ జన్మదినం సందర్భంగా బుధవారం బీరువాను బహూకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు,మండల ఎంఈఓ వెన్నంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ సేవ చేసే గుణం అందరికీ ఉండదని,అతి కొద్ది మందికి మాత్రమే ఉంటుందని అన్నారు. పాఠశాలకు బీరువా బహుకరించిన లయన్స్ క్లబ్ సేవా తరుణి ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేలూరు శారద, తుమ్మూరు శ్రీదేవి రెడ్డి, కూన పద్మావతి, వేముల మంజుల, సాదుల అరుణ, ఉమాదేవి, సులోచన, అనురాధ ,సంధ్య, వరలక్ష్మి,సంకూరి రాజు, సంధ్య, యాకయ్య ,రామ్మూర్తి ,విజయ కుమారి పాల్గొన్నారు

# దోమలపై యుద్ధం మా సంకల్పం
## పరిసరాల శుభ్రతకు సమిష్టిగా నడుము కడదాం

**తల్లాడ/జూలై30(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలంలోని నారాయణపురం గ్రామంలో బుధవారం శానిటేషన్ కార్యక్రమం ఖమ్మం జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారి డాక్టర్ చందు నాయక్ పాల్గొన్నారు ఈ సందర్భంగా నారాయణపురం గ్రామంలో ప్రతి గృహమును సందర్శించి నీటి నిల్వల ప్రాంతంలో ఆయిల్ బాయిల %౦%వేయించటం జరిగినది అదేవిధంగా నీటి నిల్వల ప్రాంతంలో థీమోఫస్ ద్రావణమును పిచికారీ చేయించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు ఉంచుకున్నట్లయితే వాటిలో దోమలు గుడ్లు పెట్టి లార్వాలు ద్వారా దోమల యొక్క సంఖ్య విపరీతంగా పెరుగుతుందని తెలియజేసినారు ప్రతివారము నీటి నిల్వలను ధ్వంసం చేయనట్లయితే లార్వాలో డింభకాలు పెద్ద దోమలుగా వృద్ధి చెంది ప్రజలను కాటు వేయడం ద్వారా మలేరియా డెంగ్యూ లాంటి జబ్బులు వస్తాయని తెలియజేసినారు కావున ఎప్పటికప్పుడు మన ఇంటి పరిసరాలలోని నీటితోట్లను



కొబ్బరిబోండాలను ప్లాస్టిక్ సీసాలను ,టైర్లను, వాడిన కూలర్లను, జాడీలు రోళ్ళు మొదలైన వాటిలో నీరు నిల్వ ఉన్నట్లయితే దోమల వృద్ధి చెందుతాయని తెలిపినారు అదేవిధంగా నీటిమడుగులలో ఆయిల్ బాల్స్ లేదా గాంబుషియా చేపలను వేసినట్లయితే నీటిలో పెరిగే దోమల లార్వాలను గుడ్లను తినడం ద్వారా వాటి యొక్క ఉత్పత్తిని తగ్గించవచ్చని తెలిపారు. డాక్టర్ చందు నాయక్ ప్రాథమిక ఆరోగ్య



కేంద్రం ను సందర్శించి వైద్యులతో మాట్లాడటం జరిగినది అటెండెన్స్ రిజిస్టర్ వ్యాధినిరోధక టీకాల నిల్వల కేంద్రం ను పరిశీలించినారుఈ కార్యక్రమంలో డాక్టర్ రత్న మనోహర్ , ఎంపీడీవో సురేష్ బాబు గ్రామపంచాయతీ ఈవో కృష్ణారావు, డాక్టర్ మహేశ్వర రావు సూపర్వైజర్లు పెద్ద పుల్లయ్య భద్రమ్మ ,మరియమ్మ ఆశ కార్యకర్త కళ్యాణి పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టై - బెల్ట్ ల పంపిణీ



**నర్సంపేట/జూలై30(జర్నలిస్ట్ వార్త):** రాజేశ్వర్ రావు పల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల కు నర్సంపేట ఎంపీడీవో శ్రీనివాస రావు చేతుల మీదుగా బుధవారం టై- బెల్ట్ లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుంది. కాబట్టి గ్రామంలోని తల్లిదండ్రులు అందరూ కలిసి వారి పిల్లలను స్థానిక పాఠశాలలో చేర్పించాలని,ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్కులు టై- బెల్ట్ లు అందించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రజాక్,పంచాయితీ సెక్రటరీ రజియా,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈదుల వీరస్వామి,ఉపాధ్యాయురాలు వసుమతి,తల్లిదండ్రులు రంజిత్,కృష్ణంరాజు,విద్యార్థులు పాల్గొన్నారు

# బెట్టింగ్ యాప్‌ల ప్రచారానికి నాకు డబ్బులు అందలేదు: ప్రకాశ్ రాజ్
## ఇక నుంచి తాను బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేయబోనని స్పష్టీకరణ



బెట్టింగ్ యాప్‌ల ప్రచారం వ్యవహారంలో తనకు నిర్వాహకుల నుంచి ఎటువంటి డబ్బులు అందలేదని సినీ నటుడు ప్రకాశ్ రాజ్ తెలిపారు. బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన కేసులో ఆయన ఈరోజు ఈడీ ఎదుట హాజరయ్యారు. ఈడీ అధికారులు ఆయనను దాదాపు ఐదు గంటల పాటు విచారించారు.

విచారణ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, బెట్టింగ్ యాప్‌లతో డబ్బులు సంపాదించవచ్చని ఎవరూ భావించవద్దని సూచించారు. ఇక నుంచి అలాంటి వాటికి తాను ప్రచారం చేయనని స్పష్టం చేశారు. ఈడీ అధికారులు తాను చెప్పిన విషయాలను నమోదు చేసుకున్నారని చెప్పారు. తనను మరోసారి విచారణకు రావాలని ఇప్పుడైతే చెప్పలేదని అన్నారు.

## ఏటీసీలను సద్వినియోగం చేసుకోవాలి
### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**మహబూబాబాద్ భ్యూరో/ జులై.30 (జర్నలిస్ట్ వార్త)**
ఆధునిక సాంకేతికతపై యువతకు శిక్షణ ఇచ్చి, ఉపాధి కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ, సెంటర్(ఏటీసీ)లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సెంటర్ లో ఈ సంవత్సరం తరగతులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రవేశాలకు సమందించిన ప్రచార పత్రాలను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి కలెక్టర్ చాంబర్ లో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఐటీఐ ప్రిన్సిపాల్ ఎన్. బాబు, , శిక్షణాధికారి ఎస్.ఉప్పలయ్య, సూపరింటెండెంట్ రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన నామ, తాతా మధు, సండ్ర



**ఖమ్మం బ్యూరో/జూలై30(జర్నలిస్టు వార్త):** తిరుమలాయపాలెం మండలం పాతర్లపాడు గ్రామ వాస్తవ్యులు తమిర వెంకటరెడ్డి, అనిత దంపతుల కుమార్తె వివాహం ఖమ్మం బైపాస్ రోడ్డు లోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో బుధవారం ఉదయం ఘనంగా జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు , ఖమ్మం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాత మధుసూదన్ , సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కనకమేడల సత్యనారాయణ, బిఆర్ఎస్ వైరా రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, మోరంపూడి ప్రసాద్ రావు, బత్తుల శ్రీనివాసరావు, గొడ్డేటి మాధవరావు, మరికంటి రేణుబాబు, వాకదాని కోటేశ్వరరావు, ఎదునూరి శ్రీను, బిఆర్ఎస్ యువత భాస్కర్, నాగేశ్వరరావు, షారుక్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య రంగాల్లో ఉన్న అన్ని రకాల సమస్యలు పరిష్కరించాలి
## ప్రతి గ్రామంలో గురుకుల సంక్షేమ కేజీవీబీ హాస్టల్లో హెల్త్ కంప్లైంట్ ఏర్పాటు చేయాలి

**సూర్యాపేట:జూలై30(జర్నలిస్ట్ వార్త):** వైద్య రంగాల్లో ఉన్న అన్ని రకాల సమస్యలు పరిష్కరించాలని, ప్రతి గ్రామంలో, గురుకుల, సంక్షేమ, కేజీవీబీ హాస్టల్ లో హెల్త్ క్యాంప్ లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ పీవైఎల్, పీడీఎస్యు, పీవోడబ్ల్యూ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఏవో కు అందించడం జరిగింది ఈ సందర్భంగా పివైఎల్ జిల్లా అధ్యక్షులు నల్గొండ నాగయ్య, పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి, పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల నర్సక్క లు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలో, ఉప ఆరోగ్య కేంద్రాల్లో అన్ని రకాల పోస్టులు ఖాళీగా ఉండటంతో గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజలకు ఉచిత వైద్యం అందని ద్రాక్షగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక మంది ప్రజలు ఆర్థిక స్తోమత సరిగలేక ప్రైవేట్ హాస్పిటలకు వెళ్లలేక అనారోగ్య బారినపడి అవస్థలు పడుతున్న పరిస్థితులు కొన్ని ప్రాంతాల్లో ఉన్నాయి. కొన్ని పిహెచ్సిలో మెరుగైన వైద్యం అందుతున్న సరిపడా స్టాప్ లేకపోవడంతో ఉన్న వారిపై అధిక



భారం పడుతుంది వెంటనే సరిపడా స్టాప్ ను అందించాలని కోరారు. సబ్ సెంటర్లో డాక్టర్లు, ఇతర సిబ్బంది సరైన సమయాలకు రాకపోవడం మూలంగా ప్రజల ఇబ్బందులకు గురవుతున్నారు సమయపాలన పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పి హెచ్ సి లో మౌలిక సదుపాయాలు కల్పించాలి. ప్రతి మండలంకు ఒక అంబులెన్స్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. ప్రతి పీ హెచ్ సి సెంటర్లో పాము, కుక్క కాటు మందులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంతో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న నకిలీ డాక్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి. మెడికల్ మాఫియా, ల్యాబ్, స్కానింగ్ సెంటర్, ప్రైవేట్ హాస్పిటల్ లో అధిక ఫీజులు దోపిడిని అరికట్టాలి. కోదాడ ఆసుపత్రికి సంబంధించిన భూమిని స్వాధీనం చేసుకొని అక్రమ నిర్మాణాలను తొలగించి కోదాడ ఆస్పత్రిలో డాక్టర్లను అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. హుజూర్నగర్, సూర్యాపేట ఏరియా హాస్పిటల్ లో డాక్టర్లను అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి. రోగులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా తగ్గ చర్యలు తీసుకోవాలి. సూర్యాపేట ఏరియా హాస్పిటల్ లో రోగుల పట్ల డాక్టర్లు, సిబ్బంది వ్యవహరిస్తున్న పద్ధతులు మార్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పివైఎల్, పి.డి.ఎస్.యు, పిఓడబ్ల్యు నాయకులు దరవత్ రవి, పోలేబోయిన కిరణ్ కుమార్, బండి రవి, రామ లింగమ్మ, పిడమర్తి భరత్, పులి రాఖి, బోర లెనిన్, కుంటు రవి, రమేష్, సతీష్, మహేష్, అనిల్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.